# ఆంధ్రస్మృతి.

## విషయసూచిక.


| | పుట. | | పుట |
|---|---|---|---|
| తోరణ. | 1.2.3 | కాలము | 53 - 54 |
| ప్రాచేతసుండు. | 4 | జహారన్నూరి. | 55 |
| ప్రణామము. | 5-6 | గండరగండపుకోట దిబ్బ. | 56 |
| ప్రశస్తి. | 7 | కూచిపూడి. | 57 - 58 |
| గాంధి. | 8 | హంపి-విజయనగరము, | 59 - 61 |
| ప్రబోధము. | 9 to 18 | కృష్ణగానము. | 62 - 67 |
| తెలుంగువాండు. | 19 ,, 24 | నర విజయ. | 68 |
| ఆంధ్రక్షేత్రము. | 25 - 27 | రాధాకృష్ణ. | 69 |
| ఆంధ్రేశ్వరి. | 28 - 29 | టంగుటూరిగారు, | 70 |
| వేదన. | 30 - 32 | బాపిబావ. | 72 |
| పూర్వశోభ. | 33 - 34 | కందుకూరి. | 73 - 75 |
| తెలుంగుతల్లి | 35 - 36 | అడచి తిప్పము. | 76 |
| ప్రతిజ్ఞ. | 37 - 38 | దర్శనము. | 76 |
| ఆంధ్రులమిత్రుంబు. | 39 | ఉపసంహారము. | 77 |
| గోదావరి. | 40 - 41 | ఆశీస్సు. | 78 |
| రాజమహేంద్రవరము. | 42 | శిష్యులు. | 80 - 81 |
| కవిస్తుతి. | 43 | కలగూర. | 82 - 83 |
| కుకవి. | 43 | | |
| తిక్కన. | 44 | **పూర్వభాగము.** | |
| కవిత. | 45 - 46 | | |
| మాతృభాష. | 47 - 49 | మాతృస్మృతి. | 1 - 7 |
| నవ్యాంధ్రము. | 50 | ఎప్పుడుదేవ. | 8 - 9 |
| ఆంధ్రవిశ్వవిద్యాలయము. | 51 | మేలుకోలు. | 10 |
| ఆంధ్రరాష్ట్రము. | 52 | మేలుకొలుపు. | 11 |

గద్య. పుట. 84 and 12

శ్రీ

# అభినందన మిత్రవాక్యము.

సింగళనందేనలొత్త్రాడి కవిత్వము, సాగించిన గ్రోలకుండు వా సాహిత్య వెన్నెలో యణగి యుండిన కమ్మని తెల్గుపీర బ్రహ్మాండపటుత్వముల్ తిరిగి సూర్యులకంకిత మిచ్చినావు. నీ గుణ సంపద్రిపించినీరవనా! శ్రీవ్యాసీ వేంకటరత్న సత్కవీ!

౨

ఒకొక్కొక్క పోల కైకొ పెక్కు కమ్మానము
  పారకోత్సములు సంబరముతోడ
ఒకొక్కొక్క ఘట్ట మందుండు కమ్మని మాంధ్ర
  తేజోవిశేషము మూర్తి భవించి
ఒకొక్కొక్క చోనేటి చక్క చిక్కనగతి
  గుర్చును మదుల ముల్కులవిధాన
ఒకొక్కొక్క పద్యమే యుక్క గుండెలనైన
  కరగించి తీరునే కన్నగనికినైన

ఏమితలపోసి వ్రాయ నూహించినావో!
కలముబట్టిన ఘటికల చలువదేమొ!
భాసురగ్రంథ రచన నుపక్రమించి
పూర్తిగావించి ధన్యత బొందినావు.

ఆంధ్రస్తుతి.

## ఆంధ్రక్షేత్రము.

౧

అమరవ్రాతపుం బారిజాతము, మహైశ్వర్యసంజాతమున్
విమలాంభఃపరిపూతముం గుశికరాడ్భవప్రఖ్యాతముం
గమనీయామృతసస్యదృశ్యఫలసత్కాసారసంఘాతముం
సుమసంశోభితకాననీసుతరు కాంతోద్భాసవిఖ్యాతముం
అమలోదారమనీషిసేవితము, మా, ఆంధ్రావనిక్షేత్రమాం.

౨

సస్యశ్యామలశోభితంబు, ఋషిహంసావాసభాసంబు, పే
ర్మాస్యభ్రాజిత హ్లాదభావగుణ బ్రహ్మజ్ఞాని సంసేవ్యమౌ
దాస్యంబెట్లు లిఖించె? నీను మటుతథ్యంబంచునో ఆంధ్రమా!
వశ్యంబైతివె సోనుమూకలకు, సౌభాగ్యంబు గోల్పోయితే!
జోస్యంబైనను జెప్పఁగేరిమునిరాజుల్ మున్నులో శార్థమై.

3

ఇది వేంగీశులపుణ్యభూమి, యిటలేవెన్నందువీక్షింపగన్
మందిచూ గ్గోసినపాడియావులవధంబుల్ మింధుకోష్ఠంబులన్
మదిలజ్జింపని శ్వేతకన్యలను నింపౌనగ్న నృత్యంబులున్
హృదయాభీలకఠోర, కంటకమహాహేయంపుజట్టంబులున్.

౮

తెలుఁగుందేశము ముక్కముక్కలయి నిస్తేజంబుగానుండెడిన్
దెలుఁగుందేశికులందఱిన్ని తెలుఁగుల్ దీపించి రాంధ్రావనిన్
దెలుఁగున్వ్యాపది తెచ్చియుంచఁబడెన్ దేశంపుసద్భాషలన్
దెలుఁగున్వారికి నైక్యమార్గము ప్రసాదింపంగ దే'ఆంధ్రిడా!

౯

పలుచఁబారెను తెల్గురక్తమిపుడే పాటన్ విచారించినన్
దొలుఁగెన్ దొల్లిటి దేశగౌరవము, గుఱుల్ లేక యేదిక్కులన్
గలుఁగెన్ కాకతి, శాతవాహన చళుక్యక్షేత్రసు కీర్తిద్యుతుల్
చలనంబొందె తెలుఁగుభూవలయమా శాజ్యోతిక్షీణించె, బల్
విలయంబొప్పెడి భోగభాగ్యముల కెన్నోటన్ విలోకించినన్

౧౦

ఒడ్డెవారికి తొల్లి యొడ్డారమును జూపి
  ఒడ్డెకిప్పుడు తలలొగ్గవలసె
తమిళతంబుల నెల్లఁ దరిమిన మనతల్లి
  తమిళులకీనాడు తగ్గవలసె
కర్ణాటలక్ష్మినిఁ గాదను మనదేవి
  కర్ణాటబేశలఁ గవయవలసె
ఔత్తరాహులకెల్ల బత్తి నేర్పిన సాధ్వి
  ఔత్తరాహులకొత్తు లొత్తవలసె
ఔర! కాలము వారింప నేరితరము?
నిత్యమాంగల్య కలకల నినద మొసఁగి
లక్ష్మితాండవంబాడు మా రాజ్యమిపుడు,
చలికిలంబడె దాస్య పిశాచినోట.

హృద్యంబై నన్నెచోడ భల్లట సోమనాదిల్ భట్టు, కృష్ణాధ్వరుల్
ఉద్యత్కీర్తులు, దివ్యలాంఛనులుగదా యున్నారు తారాద్రియై

౫

ఆనందాంబుధినోలలాడి పసిపాపమ్మౌ నీ పుణ్యక్షేత్రంతముల్
వాణీసేవపరాయణుల్, గుణఘనుల్ పాండిత్య తేజోనిధుల్
నానాపుణ్యపురాణపూరుషులు సన్మానంబుగా నీదుగ
ర్భానన్ జన్మముగాంచి రన్యయశతిక్ వర్ధిల్లి రాంధ్రావనీ!

౬

తమిళమార్గాంబుఁ దండెత్తి పండించె
రాచవంశపు నీదు రాచకోలము
శర్వాటవాణికిఁ గఱపె నిచ్ఛందంబు
నాగవర్మాభిఖ్య వేఁగిబుధుఁడు
అంగ, వంగ కళింగ, సౌరాష్ట్ర రాష్ట్రాలకొజ్జ
బంతుల నేర్పిన భాగ్యవతివి
ప్రథితమహారాష్ట్ర రాజశివాజికి
రాజ్యతంత్రమిడిన రాణివీవు
దర్శన శుభావహాకార ధన్యవీవు
వింధ్యలోనగూర్చి వజ్రాలఁ జిదినావు
తెలుఁగు మాతల్లి నేఁడిట్లు దీనవైతె
కాలగతుల నెవ్వారలు గడపగలరు!

# కాలము.

౧

కాలముమారుచుండు, కలకాలమునొక్కవిధాననుండఁగాఁ
జాలదటన్నఁ గ్రీఁబలుకు సారెకునామదినిల్చివిస్మయా
భీలతఁదోఁచె; వెండియునువీరయు గోదయసాంద్రచంద్రికా
స్మేలనమంజురేఖలలమిన్నునఁ గాంచగనూఱడిల్లితి౯

౨

కాలంబా! వెస నెంతవానినయిన౯ గగ్గోలుగావించుచు౯
మేలంబాడెదవీపుమానవుని గంభీరైకధీయుక్తితో౯
ఆలంబందునజేయుఁడైన నృపహార్యక్షుండు జార్మణ్యభూ
పాలుండెంతలో నేగతి౯ జనెఁ మును౯ భావింపన బ్రింబగు౯

3

చనిరా రెండరో రాజులిప్పటికి, రాజ్యంబుల్ గతంబయ్యె, స
జ్జనులౌ పూరుషులెందరిప్పటి కదృశ్యంబైరినీభూమి, స
న్మునిసంఘంబులయాశ్రమంబులెసఁగె౯ బూజ్యంబులై, యట్టులే
మనల౯ వీడెడిఁదెల్గుతల్లి వినుగో! మాంద్యంబో! యేహేతువో!

౪

గతియించె౯ భువిపూజ్యులైన నృపవర్గంబుల్ యశఃకాములై
గతియించె౯ మరికాకతీప్రభుమణుల్ కాలప్రవాహంబున౯
సితకీర్తి౯ గనిబాసె తిమ్మరుసుమంత్రిత్వంబున౯ గ్రాలుచు౯
ఋతవాక్కయ్య యుధిష్ఠిరుండు జనెనాబుక్కాళిపేక్షింపగ౯
బ్రతుకేదుర్లభమయ్యెనవ్యప్రభు సామ్రాజ్యాల వేయేటికి౯

# గణపవరపు కోటదిబ్బ.

౧

ఏ రారాజులుపూజసల్పిరొకొ ఆహేరంబునీదిబ్బపైన్!;
ఏ రాణుల్ పవళించియుండిరొకొ మున్నీధాత్రిహర్మ్యంబులన్
ఏ రాకన్నెలుశీర్షమందిడిరొ మున్నీగర్భమాణిక్యముల్!
ఆర జన్యులనెత్రుకండలిటవమ్మైకాక చల్లారెనా!

౨

శ్రీకాకత్యనృపాలసింహములు మున్ గ్రీడించురంగంబులన్
తోకల్ వీఁగెడుగ్రామసింగములుహద్దుల్ లేక 'బౌబౌ' యనన్
పాఱన్ నేర్చినవెల్లుదుర్భరపు రుప్పల్ దాటిదుర్గంధముల్
రాఁగన్ మానవుపో! విరించికృతిదుర్వారంపు దుష్కాలముల్.

3

ఏ రామల్, నవమల్లికాసుమములందీయంగ ముత్తైమువుల్ ;
గారాబంబుననాణిముత్తెపుసరుల్ లాజల్ పరివర్షించిరో!
ఆరాగంబసలస్తమించెనుగదన్నా; దిబ్బవాకిళ్లలో
తారాడెంగదపచ్చిమొండిచెదలున్ ;ధ్వాంతంబుతీండ్రించెడున్

౪

అదిగోఁజూడుము! కాపుకన్నియలువర్షాంతంబునన్ దిబ్బపై
ముదమొప్పారెడులేఁతనవ్వులయకెంపుల్ జారుక్రొంజేతులన్
వెదుకన్ సాగిరి రత్నపుంజములకై పీయూషద్యుతుల్ గ్రమ్మగా;
ముదిచేఁజిక్కినగొప్పవారికలుముల్ మోదానహంబేయుకున్

పలుకుఁబల్కునఁ దెల్గు ప్రాగల్భ్యములరొదల్
నిగమనాదములట్లు నివ్వటిల్ల
ప్రళయబాంబునుగూడఁ బరిహాసమునుసేయు
గుండెధైర్యము మేను నిండఁబొంగ
భ్రష్టాంధ్రసామ్రాజ్య భావిభాగ్యోదయ
దినకరత్వంబు మూర్తీభవింప
గుహను వెడలెడుసింగంపు గోఁటువాఁడు
కపటమెఱుగఁడు; కల్లలన్ గైకొనండు
'తమిళుఁడై' సనువాని తాతయినఁగాని
చీరికిఁగొనఁడు మనటంగుటూరి బుధుఁడు.

3

సతికిం జెప్పఁడు, సోదరావళినివీసంబైనఁ బేర్కొఁడు. స
త్సుతులన్ జీరఁడు గవ్వకైన, మఱిమిత్రుల్ సైతమీక్షింపఁడే
గతినైనన్ నిజదేశదాస్యలయసత్కైంకర్యసంరంభుఁడై
యతివోలెన్ జరియించుమాతృచరణధ్యానైకలోలాత్ముఁడై

౪

ఘుతుకంబందెడినిమ్మనంబు, భరతక్షోణీమహామాతకున్
వెతలందీర్పఁగజాలుస్వర్ణఘుటికల్ వేంచేసెనా! మంత్రివై
అతులప్రాభవవంశధీవిభవమాహారించి చాణక్యువై!
ధృతిస్వారాజ్యశుభాక్షతల్ చిలుకుమాంధ్రీగర్భముల్ పండఁగన్

